# యేసు చరిత్రలో తప్పిపోయిన సంవత్సరములు

మనకందరికి రహస్యములనిన ఇష్టము ప్రత్యేకముగా సారమును కల్గినవంటె. విషయమెంత భావగర్భితమైతే, రహస్యమంత ప్రశస్తమైనది. అరుదైన మరియు భద్రపరచబడి దాచబడిన ఈ జ్ఞానము అభ్యసించబడిన జ్ఞానమును సూక్ష్మ మైనదిగా చేయును. ప్రజలు ఏమి పోగొట్టుకొన్నారో తెలిసినవారు దానిని కనుగొన్నారు. ఒక ఒడంబడికను వాస్తవముగా చూచే మరియు - "యేసు చరిత్రలో తప్పిపోయిన సంవత్సరముల" మర్మమును విప్పే జ్ఞానులు ధన్యులు. చాలమంది ప్రజలు క్రొత్త ఆత్మీయత చేత పరవశులై, పరంపరగా వచ్చే క్రైస్తవులకు తెలియని ప్రపంచ యాత్రికుడైన యేసును హత్తుకొనిరి.

పారంపర్యాచారంగా వచ్చే క్రైస్తవులు కల్గిన యేసును గూర్చిన జ్ఞానము, ప్రాచీన పాలస్థీనాలో మాత్రమే ఉండే యూదా పరిస్థితులలో ఆయనను పెడ్తుంది. ప్రవక్తలచే వాగ్దానము చేయబడిన రీతిగా క్రీస్తు కుంటివారిని బాగుచేయుటకు, పేద ప్రజలకు ఆహారమిచ్చుటకు, చనిపోయినవారిని లేపుటకు, దేవుని రాజ్యమును ప్రకటించుటకు, దేవునికి విధేయత చూపుటకు, అనేకుల కొరకు విమోచన క్రయధనముగా చనిపోవుటకును, ఆయన దైవత్వమును మరియు అసమానమైన ఆయన ధర్మమును నిరూపించుకొనునట్లు మృత్యువును జయించి తిరిగి లేచుటకును యూదా ప్రజలయొద్దకు వచ్చెను. ఆయన ఆరోహణుడై (పరలోకానికి తిరిగి వెళ్ళుట) వెళ్ళక ముందు, సర్వలోక జాతులను శిష్యులను చేయుమని యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించెను (మత్తయి 28:18-20; అపో.కా. 1:8); అయినను, ఆయన స్వంత పరిచర్య (సేవ) పాలస్తీన దేశమైన ఆయన మాతృ భూమికే పరిమితమైనది.

బైబిలు పరిజ్ఞానములో, యేసు లోక రక్షకుడగుటకు ప్రపంచ యాత్రికుడు

కానక్కరలేదు. ఐగుప్తునకు యేసు యొక్క యాత్ర, బాల్యమునకు చెందినదిగా మత్తయి(సువార్తికుడు) వ్రాసెను కాని హేరోదు రాజు ఖడ్గమునుండి పలాయనమగుట యొక్క ప్రాముఖ్యత, ప్రవచనముయొక్క నెరవేర్పుగా వివరించబడినది. " ఐగుప్తులోనుండి నా కుమారుని పిలిచితిని" (మత్తయి 2:15; హోషెయ 11:1 చూడండి). దేవుడు యేసును "ఐగుప్తులోనుండి" పిలిచెను ఐగుప్తువైపునకు కాదు లేక ఇతర తూర్పు ప్రదేశానికి కాదు.

యేసు ఆయన స్వస్థలములోని సమాజ మందిరములో బోధించినప్పుడు, అనేకులు అయన బోధకు ఆశ్చర్యపడి విస్మయమొందిరి. "... ఈ సంగతులు ఇతనికి ఎక్కడనుండి వచ్చెను? ఇతని చేతులవలన ఇట్టి అద్భుతములు జరుగుటకు ఇతనికియ్యబడిన ఈ జ్ఞానమెట్టిది? ఇతడు మరియ కుమారుడు కాడా? ఇతడు యాకోబు, యోసే, యూదా, సీమోను అనువారి సహోదరుడగు వడ్లవాడు కాడా? ఇతని అక్కచెల్లెండ్రందరు మనతోనున్నారు కారా?" (మార్కు 6:2,3; మత్తయి 13:53-58). వారు ఎరిగిన యేసు - ఈ స్వస్థలపు బాలుడు, ఇంత అధికారముతో బోధించి అద్భుతములు చేయునని తెలిసికొనుటకు అదిరిపడిరి.

యేసుయొక్క బైబిలు చరిత్ర, 12 మరియు ముప్పై సంవత్సరాల మధ్యగల ఆయన జీవితమును లూకా సువార్తలోని ఒక్క వాక్యము సంగ్రహముగా తెల్పినది: " యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను." అయినను, ఆయన పాలస్తీనా దేశమును విడిచిపెట్టెనని ఏ విధమైన సూచన లేదు. వడ్ల వానిగా ఆ విధంగా చేయుటకు ఏ కారణమును లేదు. దేవుని కుమారునిగా ఆయన, " ఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొఱ్ఱెలయొద్దకేగాని మరి ఎవరియొద్దకును నేను పంపబడలేదు." అనెను (మత్తయి 15:24). యేసు ఎప్పుడునూ మరి గొప్పదైన బోధను వెదకుటకు లోకములో పరిశోధన

చేయుటలో ఆసక్తి చూపలేదు : వాస్తవానికి " రక్షణ యూదులలోనుండియే కల్గుచున్నది " (యోహాను 4:22) అని ఆయన సమరయ స్త్రీతో నమ్మకమైన రీతిలో నిర్ధారించెను. సువార్తలను చదువుట యేసుయొక్క జీవితములో ఏ విధమైన లోపమును (అంతరాయమును) బయలుపరచదు. సంవత్సరములేవీ నష్టమైపోలేదు(పోగొట్టుకొనబడలేదు). విశేషంగా కొన్ని సంవత్సరములు సంగ్రహించబడినవి. యేసుయొక్క తరువాతి సేవ, ఆయన చిన్న బిడ్డగానున్నప్పుడు వేదాంతములో కనుపరచిన శ్రద్ధ వలన ఆయన తన తండ్రినుండి వడ్రంగి పని నేర్చుకొనేటప్పుడు లేఖనములను(శాస్త్రములను) అధ్యయనము చేసినట్లు మనము ఊహించుకొనవచ్చును. " పోగొట్టుకొనిన సంవత్సరములు "గా అనుకొనబడిన దానిపై బైబిలు పండితుడైన ఎడ్గర్ గుడ్‌స్పీడ్ యేసు " ఎవ్వరునూ, ఎప్పుడునూ వాడని విధంగా ఆయన ఆ కాలములో అటువంటి అధికారంతో " హెబ్రీ ప్రవక్తలను వాడివాడు అనడంలో ఆశ్చర్యమేమీ లేదు.(1)

సువార్తలలో యేసుయొక్క బహిరంగ సేవకు కీలకమైనది తూర్పున నివాసము చేయుటకాదుగాని ఆయన బాప్తిస్మమే. ఇది తండ్రియైన దేవుడు బహిరంగంగా ఆయనకు అధికారమిచ్చి ముద్రవేసిన సమయము మరియు పరిశుద్ధాత్మ శక్తితో ఆయనమీదికి వచ్చిన సమయము. యేసుయొక్క తరువాతి బోధ మరియు సేవ ఒక హైందవ గురువు లేక బౌద్ధ పండితుని సేవ లేక బోధవంటిది కాదు. ఆయన పునరుర్థానమును బోధించినాడు, అవతారమును గూర్చి కాదు. ఆయన తన శిష్యులకు ఒక వ్యక్తిగత దేవునితో సంబంధమును కలిగియుండాలని బోధించినాడు, పురుషవిహీన(వ్యక్తిగతము కాని) సిద్ధాంతమును కాదు. ఆయన శరీరములో అసమానమైన రీతిలో దేవునిగా ఉండుటకు ప్రకటించుకొని మరియు ప్రత్యక్షంగా చూపించినాడు, దేవుని తెలిసికొనిన గురువులలో ఒకనిగా కాదు (2).

అయినప్పటికీ, క్రొత్త నిబంధననుండి రెండు లేఖన భాగములు కొన్నిసార్లు

యేసును ప్రపంచ యాత్రికుడుగా తీర్పుతీర్చినవి. మొదటిది యోహాను 2:25- " యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతిదానిని వివరించి వ్రాసినయెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైననూ చాలదని నాకు తోచుచున్నది " (3). ఇది తూర్పువైపునకు చేసిన వృత్తాంతములకు అవకాశమిచ్చినట్లనిపించుచున్నది. అయినప్పటికి, దీనికి సమమైన వాక్యభాగము ఈ వచనమునకు మరింత స్పష్టతను చేకూర్చుచున్నది.

> మరియు అనేకమైన యితర సూచకక్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదుగాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20 : 30, 31).

యోహాను యేసుయొక్క అద్భుతశక్తిచేత ముంచెత్తబడినాడు కాని యేసునందు విశ్వాసమును ప్రోత్సహించుటకు కొన్ని ఖచ్చితమైన భాగములను ఎన్నుకొన్నాడు. యేసు కార్యముల పూర్తి వివరణకు భూలోకములోని గ్రంథములన్నియు సరిపోవు అని చెప్పబడిన వాక్యము ఆయనను గూర్చి చెప్పబడిన దేనిగూర్చియైననూ సామాన్యమైన ధృవీకరణ కాదు. వాస్తవానికి, యోహాను మొదటి పత్రికలో క్రీస్తు సిద్ధాంతములను అపార్థము చేసికొనే క్రీస్తు విరోధులను గురించి హెచ్చరించెను (1 యోహాను 4:1-4). ఈ లోకములో మదర్ థెరిస గురించి చెప్పే స్వీయ చరిత్రలన్ని ఆమె ప్రేమాకార్యములను గురించి వ్రాయుటకు సరిపోవు అని ఒకరు చెప్పవచ్చునుగాని ఆమె ఫ్రాన్స్‌లో తన యౌవన కాలమును అందానికి ఒక నమూనాగా గడిపెనని చెప్పే ఆమె స్వీయచరిత్రకు దారి తీయదు! పాలస్తీనా దేశములో యేసు ఆయన శిష్యులతో ఉన్నప్పుడు చేసిన కార్యములను యోహాను చెప్పుచున్నాడు. పోగొట్టుకొనిన సంవత్సరములు ప్రశ్నార్థకము

కాదు.

యేసు మర్మము (1984), అనే తన పుస్తకములో జానెట్ బాక్ బాప్తిస్మమిచ్చే యోహాను యేసును ఎరుగలేదు అని చెప్పిన యోహాను 1:31ను యేసు చాల కాలము వరకు పాలస్తీనా దేశమునుండి దూరముగా ఉండెననుటకు నిదర్శనముగా తీసికొని చెప్పెను. లేకపోయినచో, యేసుయొక్క సహోదరుడు యోహాను ఆయనను గుర్తించేవాడు(4). యోహాను " ఇశ్రాయేలునకు ప్రత్యక్షమగు దినమువరకు అరణ్యములోనుండి" ఒంటరిగా జీవించిన వ్యక్తి (లూకా 1:80) అనే స్పష్టమైన వాస్తవమును బాక్ గుర్తించలేక పోయినారు; ఆయన యేసుతో పెరగలేదు కాబట్టి యేసును ఎరిగియుండక పోవచ్చును. యేసు మీద పరిశుద్ధాత్మ దిగి వచ్చినదన్న వాస్తవము తప్ప యోహాను యేసే మెస్సీయాయని తెలిసికొన లేకపోయినాడు అని కూడ అర్థమియ్యవచ్చును (యోహాను 1:29-34). ఏది ఏమైనప్పటికిని, పోగొట్టుకొనిన(తప్పిపోయిన) సంవత్సరములు మరియు ప్రపంచ యాత్రలు ఒకే విషయము కాదు.

అయినప్పటికినీ, ఈ నిశ్శబ్ద లేక " తప్పిపోయిన"(పోగొట్టుకొనిన) సంవత్సరములు సంగ్రహించబడిన సంవత్సరములలో యేసుయొక్క పూర్తి అర్థమున్నదని నమ్మిన అనేకమందిని భ్రమలోనికి మరియు పరధ్యానము లోనికి నడిపించినది.

**నోటోవిచ్ నికోలస్ యొక్క ప్రవేశము:**

1894లో రష్యా దేశానికి చెందిన నోటోవిచ్ నికోలస్ అనే దినచర్య వ్రాసే జర్నలిస్ట్, ఒక సంవత్సరములోనే ఎనిమిది సార్లు అచ్చు వేయబడి చాల ప్రసిద్ధి చెందిన వివాదాస్పదమైన యేసుయొక్క అవిదితమైన జీవితము అనే గ్రంథమును ఫ్రాన్స్ దేశములో ప్రచురించినాడు. తరువాత అదే

సంవత్సరములో, జర్మన్ మరియు ఇటాలియన్ తర్జుమాలతో పాటు ఆంగ్ల తర్జుమాలు, కొన్ని సంవత్సరములైన తర్వాత స్వీడిష్(1896) మరియు స్పానిష్(1909) తర్జుమాలు కూడా వెలువడినవి(5). నోటోవిచ్ చెప్పినవి ఎంత సాహసముతో కూడినవో అతని కథ కూడా అంతే వింతైనది(క్రొత్తది). అతని కథ సరియైనది, చారిత్రాత్మకమైనదే అయితే స్థాపించబడిన క్రైస్తవ్యము సరియైనది కాదు.

ఈ వివాదము యేసు 13 నుండి 29 సంవత్సరముల మధ్య వయస్సులో తూర్పుకు ప్రయాణము చేయుటకొరకు పాలస్తీనాను వదలిపెట్టెనని చెప్పే " మానవ కుమారులలో అగ్రగణ్యుడు : పరిశుద్ధుడైన ఇస్స జీవితము" అనే పోయినదని అనుకొన్న టిబెట్‌కు చెందిన గ్రంథముపై కేంద్రీకరించబడినది. నోటోవిచ్ మరి విశేషంగా చిన్నగా ఉన్న ఈ గ్రంథమును అతని గ్రంథానికి కేంద్రముగా(ప్రాణముగా) పెట్టుకొనెను. అతడు ఏ విధంగా పోగొట్టబడిన గ్రంథమును కనుగొన్నాడో మరియు దాని ప్రాముఖ్యతను గూర్చి ఏమి చేసినాడో వివరిస్తూ కొన్ని వ్యాసములను దీనికి చేర్చినాడు.

1907లో నోటోవిచ్ చెప్పిన అనేక విషయములను ప్రతిధ్వనించే, యేసుక్రీస్తు యొక్క అక్వేరియన్ సువార్తను లెవి డౌనింగ్ మాధ్యమ గ్రంథముగా అంకితము చేసెను. ఎలిజబెత్ క్లార ప్రాఫెట్ (1984) యొక్క యేసు పోగొట్టుకొనిన సంవత్సరములు, జానెట్ బాక్‌యొక్క యేసు మర్మము మరియు హోల్గర్ కెర్స్టీన్‌యొక్క యేసు భారతదేశములో నివసించెను (1986) వంటి అనేక పుస్తకములు - నోటోవిచ్, డౌనింగ్ మరియు ఇతరులు చెప్పిన విషయములను చారిత్రాత్మిక క్రైస్తవ్యమునకు ముఖ్యమైన సవాళ్ళుగా చూపించినవి. కొద్ది మార్పులతో వారందరు గూఢమైన తూర్పునకు యేసు పరదేశస్థుడు కాడని నమ్ముదురు. ఆయన అక్కడ జీవించి ప్రాచీన బోధలను గ్రహించి, పాలస్తీనాకు జ్ఞానము పొందిన గురువుగా తిరిగి వచ్చెను. కాని ఇదంతయు రష్యాకు చెందిన నోటోవిచ్ అనే కలవరపరచే

దినచర్య వ్రాసే జర్నలిస్ట్‌చే ప్రారంభించబడినది. అతడు అసలు ఏమి చెప్పెను మరియు దానికి రుజువు ఏమిటి?

యేసు క్రీస్తు అవిదిత జీవితము అనే పుస్తకము యొక్క పీఠికలో నోటోవిచ్ టర్కీ యుద్ధమైన తర్వాత(1877-78), " భారత దేశాన్ని, మరియు ఆ దేశ ఆచారములను సంతరించుకొనే ప్రజలను, గొప్పదియు, మర్మముతో కూడిన ప్రాచీనత్వము మరియు వారి దేశముయొక్క బ్రహ్మాండమైన, గంభీర ధర్మము"ను అధ్యయనము చేయుటకు భారత దేశమునకు ప్రయాణము చేసెను(6). అనేక ప్రయాణములైన తర్వాత అతడు లదాక్, టిబెట్‌కు చేరి అక్కడనుండి రష్యాకు తిరిగి వెళ్ళుటకుద్దేశించెను. కాని అక్కడున్నప్పుడు కొన్ని గొప్ప ఆశ్రమములలో(మఠాలు) " యేసు క్రీస్తు జీవితమునకు సంబంధించిన అనేక ప్రాచీన చరిత్రలను " ప్రధాన లామానుండి వినియున్నాడు(7). నూతన శక్తితో నోటోవిచ్ రష్యాకు తిరిగి వెళ్ళుటకు బదులు ఆయన ఈ చరిత్రలను వెదకి వెంటాడుటకు తీర్మానించుకొనెను. లదాక్ రాజధానియైన లేహ్‌లో ఉన్నప్పుడు, ప్రధాన లామ ఈ వ్రాయబడిన పుస్తకముల కాపీలు ఉంచబడినవని చెప్పిన హిమిస్ ఆశ్రమమును దర్శించెను. అనుమానమును రేకెత్తించకుండు నిమిత్తము, అతడు భారతదేశమునకు తరలి వచ్చుటకు తీర్మానించుకొనెనని చెప్పుచున్నాడు(8). అతడు తరలి వచ్చిన తర్వాత, తనంతటతానే కాలు విరుగగొట్టుకొని తద్వారా చికిత్స కొరకు చివరిగా " పోగొట్టుకొనిన" యేసుయొక్క సంవత్సరములను తిరిగి సంపాదించుకొనుటకు హిమిస్‌కు తిరిగి వచ్చెను. అతని విన్నపము మీద ప్రధాన లామ " యేసు క్రీస్తుకు సంబంధించిన వ్రాత పూర్వకమైన లేఖనములను తెచ్చి ఇచ్చెను మరియు అతనికి భాషాంతరము చేసేవాడు లామ చదివినదంతయు టిబెట్ భాషనుండి తర్జుమా చేసి అతని నోటుపుస్తకములో వ్రాసెను(9)." ఆ వృత్తాంతములో " బ్రాహ్మణులచేత మరి ముఖ్యముగా నేపాల్ మరియు భారత దేశమునకు చెందిన బౌద్ధ చరిత్రకారులచేత(10) ఖచ్చితమైన సవరణలు చేయబడుటచేత" దాని

ప్రామాణికతను అతడు అనుమానించలేదు.

నోటోవిచ్ ఆ దస్తావేజు యొక్క ప్రామాణికత విషయములో ఎంత రూఢిగా ఉండెననగా అతడు తన హస్త కవచమును క్రొత్త నిబంధన సువార్తలను ఆదరించిన వారియెదుట పారవేసి అతడు కనుగొనినది "యేసు చనిపోయిన మూడు లేక నాలుగు సంవత్సరాల తర్వాత సమకాలీనుల మరియు సాక్షుల వివరణలనుండి సంగ్రహించబడినది కాబట్టి సువార్త వివరణలకంటె సత్యమునకు దగ్గరగాను మరింత రూఢియైన రీతిలోనున్నదని చెప్పుచున్నాడు." ఎందుకనగా అతడు ఇవి తరువాతి కాలములో వ్రాసినవని అనుకొన్నాడు(11).

కాబట్టి బయలుపరచబడిన, రూఢిగా చెప్పబడిన మూల గ్రంథము, వృత్తాంతపు ప్రవాహమువలె ప్రవహించుచున్నది. కాని ఈ మూలగ్రంథము ఏమి చెప్పుచున్నది?

**పరిశుద్ధుడైన ఇస్స(యేసు) జీవితము:**

నోటోవిచ్ యేసు క్రీస్తుయొక్క అవిదితమైన జీవితము అనే గ్రంథములోనే " మానవ కుమారులలో అగ్రగణ్యుడు : పరిశుద్ధుడైన ఇస్సయొక్క జీవితము" అనే పేరు గల గ్రంథముగా ప్రచురించినాడు. అది వచనములు కల్గిన 14 అధ్యాయములుగా విభజించబడినది. అది " ఇశ్రాయేలు దేశములో ఒక గొప్ప నేరము చేయబడినది"(1:1) " విశ్వముయొక్క ఆత్మను కల్గిన న్యాయవంతుడైన గొప్ప ఇస్సను " హత్యచేసిన(1:2) విషయంతో కూడిన విలాపముకల్గిన ఉపోద్ఘాతముతో ఆరంభమగుచున్నది. ప్రజలను, అపారమైన కృపకల్గిన అభేద్యమైన(విడదీయలేని) ఏకైక సృష్టికర్త దగ్గరికి తిరిగి నడిపించుటకు ఇస్స(యేసు) అవతార పురుషుడైనాడు(1:4).

గ్రంథములో వ్రాయబడిన రీతిగా ఈ వృత్తాంతమును ఇచ్చిన " వర్తకులు ఇశ్రాయేలు దేశమునుండి వచ్చిరని" తరువాతి వచనము చెప్పుచున్నది (1:5). దీని తర్వాత ఫరోనుండి దేవుని ప్రజలను విడిపించి భద్రపరచిన రాజకుమారుడైన మోసస్(మోషే) పాత్రయొక్క వివరణ, ఐగుప్తులోని ఇశ్రాయేలీయుల దాస్యమును గూర్చిన చర్చ ఉన్నవి. మోష ఇశ్రాయేలీయులను దేవునియొద్దకు తిరిగి నడిపిస్తాడు కాని వారు త్వరలోనే విగ్రహారాధనకు తిరిగిరి(12).

తదనంతరము రోమా ప్రభుత్వ దౌర్జన్యము ద్వారా దేవుడు ఇశ్రాయేలీయుల ద్రోహమును శిక్షించుటను గూర్చి మనము వింటాము. అయినసూ దేవుడు తన ప్రజల ప్రార్థనలు విని "మానవ ఆకారములో అవతరించుటకు తీర్మానించుకొనెను"(4:1). " అయన మానవునికి, దైవత్వముతో తన్నుతాను ఐక్యపరచుకొని నిత్యానందము పొందుటను గూర్చి బోధించు"టకు " నిత్యాత్మ" మానవ ఆకారములోనికి వచ్చెను.(4:3).

దేవుడు ఈ బిడ్డ ద్వారా మాట్లాడెను, మరియు " ఏకైక అదృశ్య దేవుని" గూర్చి మాట్లాడుచూ " తప్పిపోయిన ఆత్మలను పశ్చాత్తాపపడి వారి పాపములనుండి తమ్ముతాము శుద్ధి చేసికొనవలెనని హెచ్చరించుట" ద్వారా ఇస్స తన యౌవన కాలములోనే అనుచరులను పొందగలిగెను (4:8). అయినప్పటికి, 13 సంవత్సరాల వయస్సు కలిగి అతడు పెండ్లి చేసికొన వలెనని ఎదురు చూచినప్పుడు ఇస్స వర్తకుల గుంపుతో యెరూషలేమును విడిచి " సింధ(ఇండియా) వెపునకు ప్రయాణము చేసెను"(4:13).

14 సంవత్సరముల వయస్సు కలిగినప్పుడు, ఇస్స " దేవునిచేత ప్రేమించబడిన దేశములో సింధ్ వైపునకు వచ్చి ఆర్యుల మధ్యలో స్థిరపడెను"(5:1). అతని ఘనత ఉత్తర సింధ్‌లో వ్యాపించిన తర్వాత, "ద్విజైన్ అనే దేవుని భక్తులు" అయనను వెదకిరి కాని అతడు

"మోసపోయిన ఆరాధికులను విడిచి"(5:3) బ్రాహ్మణ పూజారులు వేదాలను గ్రహించుటెట్లో, ప్రార్థనతో శారీరిక రుగ్మతను ఏ విధంగా స్వస్థపరచవలెనో, పరిశుద్ధ లేఖనములను ఏ విధంగా బోధించవలెనో, మానవునిలోనుండి చెడు కోరికలను పారద్రోలి అతనిని దేవుని పోలికగా ఏ విధంగా చేయవలెనో ( 5:4) బోధించిన " ఆర్సిప్ దేశములోని ద్వజగర్‌నాథ్"కు(5:3) వెళ్ళెను.

ఆరు సంవత్సరములలో ఇక్కడ మరియు "ఇతర పరిశుద్ధ పట్టణములలో" (5:5), ఇస్స హిందువులలో తక్కువ కులములవారిని ప్రేమించి దౌర్జన్యము చేసే ఉన్నత వర్గాలను వ్యతిరేకించి వారిని ఆదరించుచూ జీవించెను. అతడు దేవుని మాత్రమే ఆరాధించాలనే విశ్వ వ్యాప్తమైన నియమమును సమర్థించుచూ, "పురాణ మరియు వేదముల దైవావేశమును సహితము కాదన్నాడు "(5:12-13) .ఇస్స విగ్రహారాధనంతటిని వ్యతిరేకించి నిర్జీవమైన వస్తువులను ఆరాధించే వారి మీదికి దేవుని ఆగ్రహమును తీసికొని వచ్చెను(5:15-26). దేవుడు " తన దైవత్వములోని భాగమును ఊదిన మర్మమైన మానవుని జీవముయొక్క కారకుడు" (5:18).

ఉన్నత వర్గాలకు చెందిన పూజారులు మరియు సైనికులు, వారి బోధను ఇస్స నిరాకరించుట పట్ల అవమానపరచబడి అతనిని చంపుటకు ప్రయత్నించిననూ, అతడు " ఏకైక మహత్తరమైన బ్రహ్మను(6:2) ఆరాధించే ప్రజలయొద్దకు, గొప్ప బౌద్ధ సఖ్య-ముని వచ్చిన ప్రదేశమైన గౌతమైడ్స్ దేశానికి పారి పోయెను." వేరేవిధంగా చెప్పాలంటే, బ్రహ్మను ఆరాధించే బౌద్ధమతస్థుడు కనీస విషయము చెప్పుటకు సంఘర్షణకు లోనైననూ, ఇస్స బౌద్ధ మతమునుండి హిందూ మతమునకు పోయెను(13). అప్పుడాయన పళి భాషను బాగుగా నేర్చుకొని పవిత్ర సూత్రములను (బౌద్ధ మత లేఖనములు) ఆరు సంవత్సరముల వరకు అధ్యయనము చేసి తరువాత " పవిత్ర పత్రాలను(చుట్టలు) పరిపూర్ణముగా విశదపరచెను"(6:4).

అప్పుడతడు నేపాల్‌ను, హిమాలయ పర్వతములను వదిలిపెట్టి రాడ్జిపౌతన్ లోయలోనికి దిగివెళ్ళెను. తరువాత అతడు పశ్చిమానికి కదలివెళ్ళి " మానవుని చేత పొందదగిన శ్రేష్టమైన పరిపూర్ణతను " గూర్చి ప్రతిచోట ప్రచారము చేసెను (6:5). విగ్రహములను సృష్టించేవారు నిత్యాగ్నికి బలియైపోతారని హెచ్చరించుచూ " అన్యుల "(6:7-16) మధ్యలో విగ్రహారాధనను దండించుచూ ఉండెను(7:10). చాల మంది వారి విగ్రహాలను విడిచిపెట్టిరి (7:1).

ఇస్స తరువాత పర్షియాలో ఆగెను. అక్కడ అతడు, దేవుని మంచివాడుగను చెడ్డవాడుగను చూచినందుకు మరియు సూర్యుని ఆరాధించుచున్నందుకు జొరాష్ట్రియన్‌ల చర్మమును ఒలిచినాడు. మునీశ్వరులు దీనిని అంగీకరించక మధ్యరాత్రి సమయములో ఇస్సను క్రూరమృగాలకు ఆహారంగా పెట్టడానికి వెలుపల ఉన్న పెద్ద రహదారి దగ్గర వదిలివేసిరి, అయిననూ అతడు తప్పించుకొనెను.

ఇస్స 29 సంవత్సరాలప్పుడు మూడు సంవత్సరాలకొరకు ఇశ్రాయేలు దేశమునకు తిరిగి వెళ్ళెను. అక్కడ అతడు దేవుని సన్మానించుటకు ఉన్నత నైతిక విలువలను, నిస్వార్థతను, రోమా సామ్రాజ్యముయొక్క దౌర్జన్యమును యెదిరించకూడదనియు బోధించెను. యూదామత నాయకత్వముచేత అడ్డగించబడలేదుగాని పిలాతు, ఇస్స తిరుగుబాటును రేకెత్తిస్తాడని భయపడెను. పిలాతు ఇస్సని యూదా న్యాయాధిపతులకు అప్పగించెను. వారతనిలో ఏ తప్పిదమునూ కనుగొనలేదు. " ఈ నీతిమంతుని రక్తమును గూర్చి మేము నిరపరాధులము "(13:5) అని చెప్పుచూ ఒక పవిత్ర గిన్నెలో వారి చేతులను కడుగుకొనిరి.

అయినప్పటికిని, పిలాతు జయించినాడు. ఇస్స సిలువ వేయబడ్డాడు. సిలువ మీద ఒక పూర్తి దినమైన తర్వాత, ఇస్స " స్పృహ తప్పిపోయి, దేవునితో

ఐక్యపరచబడుటకు ఆయన ఆత్మ శరీరమునుండి విడిపోయినది" (14:4). "ఈ విధముగా కఠినమైన పాపులను రక్షించి, బాధపడేవారిని ఆదరించిన నిత్యాత్మయొక్క ప్రతిబింబమై మానవ రూపములోనున్న భూసంబంధమైన ఆయన ఉనికి అంతమొందింది"(14:4).

అప్పుడు పిలాతు ఆయన శరీరమును తన బంధువులకిచ్చుటకు ఆజ్ఞాపించెను. వారు దానిని ఒక సమాధిలో ఉంచగా అనేకులు రోదించుటకును, ఏడ్చుటకును వచ్చిరి. మూడు దినములైన తర్వాత, పిలాతు ప్రజలలో తిరుగుబాటు వచ్చునేమోయని భయపడి ఇస్స శరీరమును ఇంకొక స్థలములో పెట్టెను(14:6). ఇస్స యొక్క అనుచరులు కొందరు ఖాళీ సమాధిని దర్శించినప్పుడు, "దివ్యాత్మలో ఒక భాగముకలిగి భూమి మీద నివసించిన పరిశుద్ధునియొక్క మర్త్య మైన శేషములను తీసికొనుటకు ప్రధాన న్యాయాధిపతి పరలోకమునుండి ఆయన దూతలను పంపెను" (14:7).

ఇది పిలాతునకు ఆగ్రహము పుట్టించి ఇస్స పేరు మీద అన్య మతమును ప్రచారము చేసినందుకు మరణ శిక్ష విధించేటట్లు చేసినది. హింసలకు గురియైనప్పటికిని, గొప్ప సృష్టికర్తకు ప్రాముఖ్యములేని లోకముకొరకు "వారి మొండి తప్పిదములను విడిచిపెట్టి, వారి ఆత్మల రక్షణ గూర్చి ఆలోచించి పరిపూర్ణానందము సంపాదించవలెనని" ఇస్సయొక్క అనుచరులు అన్యులకు ప్రకటించుటకు ఇశ్రాయేలు దేశమును విడిచిపెట్టిరి (14:10). వారు విజయమును పొందిరి(14:11). ఈ విధంగా పరిశుద్ధుడైన "ఇస్సయొక్క జీవితము" ముగిసినది.

**ఇస్స ప్రకారము వాస్తవము:**

ఈ గ్రంధముయొక్క వేదాంతము బౌద్ధమతము, హిందూమతము, యూదా మతము మరియు క్రైస్తవ మతములయొక్క కుతూహల(పరిశోధనా)

కలయిక. ఇస్సయొక్క దేవుడు పశ్చాత్తాపపడని విగ్రహారాధికులకు నరక యాతన యున్నదని బెదిరించుచూ, ఆరాధనను అడుగుచూ విగ్రహారాధనను సహించని నైతిక విలువలుగల (యూదా మతము కాబట్టి) దేవుడుగా కన్పించుచున్నాడు. సువార్తలలో ఉన్న బోధలతో ఇస్సయొక్క బోధలకు దగ్గరి పోలికలు ఉన్నందున మరి ముఖ్యముగా అతడు మోషెయొక్క నియమములను వదిలివేయుటకు రాలేదు గాని :" మానవుల హృదయములలో వాటిని తిరిగి స్థాపించుటకు" వచ్చెనని చెప్పినప్పుడు (10:21, మత్తయి 5:17-20 తో పోల్చి చూడండి) వీటిలో క్రైస్తవ మూల సూత్రములున్నవి. అయిననూ, ఇస్స ప్రత్యక్షత " విశ్వముయొక్క ఆత్మను కనుపరచేవాడుగా" చెప్పబడినది గనుక దేవుడు మానవ రూపమును ధరించినాడన్న క్రైస్తవ యోచన కంటె హిందూ అవతారము (నియమిత కాలాలలో దేవుడు అగుపడుట)యొక్క అద్వైత సిద్ధాంతమునకు దగ్గరగానున్నది. ఇతర మతముల గురించి అతనికి తెలిసినపుడు అతడు వాటిని విమర్శించేవాడు. కాని బౌద్ధమతమునకు అనుకూలముగా అతని బుద్ధి మళ్ళింది. " ఘనులైన బుద్ధుల నియమాలను" చదివే స్పష్టమైన ఉద్దేశములతో ఇశ్రాయేలును విడిచిపెట్టాడు(14:13). జొరాష్ట్రియన్ మతము మరియు జైన మతము చాల తక్కువ మన్ననలను పొందినవి.

ఈ గ్రంథము చూపించిన ఇస్స మరియు నోటొవిచ్ వివరణ బైబిలు చరిత్రలోని అనేక విషయములనుండి వేగముగా వేరుచేయబడినవి, కాని నిర్ణయించదగిన కొన్ని వ్యత్యాసములు మాత్రమే చెప్పబడినవి.

" ప్రార్థనల ద్వారా శారీరిక రుగ్మతలను ఏ విధంగా స్వస్థపరచవలెనో " ఇస్స హిందువులనుండి నేర్చుకొన్నట్లుగా మనము చదువుతాము(5:4). కాని ఈ గ్రంథచరిత్ర అతడు ఆ విధంగా చేసినట్లుగాని లేక అతని సేవనుగూర్చిన అద్భుతమైన స్పర్శగాని చూపించదు. ఇస్స యేసువలె అద్భుతములు తెలిసినవాడు కాదు.

ఇస్స కథలో, యూదామత నాయకులు ఇస్సను చంపవద్దని పిలాతును వ్యతిరేకిస్తూ ఇస్సను సమర్థిస్తారు. ఇది ఆయన మరణమునకు కారకులైన రోమా రాజ్యము మరియు యూదా నాయకత్వమును తెలియజేసే అన్ని నాలుగు సువార్తలకు వ్యతిరేకముగానున్నది. యూదామత వ్యవస్థకు యేసుకు మధ్య పెరుగుచున్న ఆంధోళనకరమైన పరిస్థితులు ఇస్స వృత్తాంతములో లేవు.

ఇస్స ఏదో విధంగా దేవుడు బయలుపరచినవాడైనప్పటికి, బైబిలు జ్ఞానము ప్రకారము అతడు మానవ రూపము కాదు. అతడు "విశ్వముయొక్క ఆత్మ" యొక్క అవతారముగా (1:2) మరియు " దివ్యాత్మలోని ఒక భాగమును కల్గి భూమి మీద నివసించిన పరిశుద్ధుడుగా"(14:7) చెప్పబడినాడు. ఈ వివరణలు లోకాన్ని సృష్టించిన " వాక్యము శరీరధారియైనాడు" అని చెప్పే బైబిలు వేదాంతానికి పూర్తిగా అన్యపరంగా ఉన్నవి (యోహాను 1:1-18).

ఇస్స మరియు ఈ వృత్తాంతము మరల మరల పాపము, ప్రత్యేకంగా విగ్రహారాధనను గురించి మరియు పాపమునుండి పశ్చాత్తాపపడే ఆవశ్యకతను గురించి చెప్పుచున్నవి. అయినమా, ఇస్స పాపము కొరకు ఏదైనా ప్రాయశ్చిత్తార్పణమును గురించి ఏమియు చెప్పలేదు. విశేషముగా, " అతని పొరుగువారికి చేయవలసిన మంచి, నిత్యాత్మతో వేగంగా ఐక్యపరచడానికి ఖచ్చితమైన మార్గము " (6:6), " మొదటి పవిత్రతను తిరిగి సంపాదించు కొన్నవాడు తన దోషములు క్షమించబడినవాడై చనిపోవును " (5:18; 9:5). మరియు రక్షణ అనేది ఒకడు తను ఈ అంతర్వాసిలో లీనమైయున్నాడని అని తెలిసికొనుటే అని తెలియపరచబడినది(4:3). ఇస్స సిలువ వేయబడుట ద్వారా మన పాపములకొరకు ప్రాయశ్చిత్తము చేసే విమోచకుని కంటె ఎక్కువగా ఒక నైతిక బోధకుడు మరియు ప్రచారకుడుగా ఉన్నాడు.

ఇస్సయొక్క సిలువ వేయబడిన వృత్తాంతము ఈ గ్రంధములో ఒక చిన్న భాగమును మాత్రమే ఆక్రమించుకొన్నది, కాని సువార్తలు యేసు జీవితములోని మరి ఏ ఇతర సంఘటనను గూర్చి చెప్పనంతగా దీనిని గూర్చి నొక్కి వక్కాణించి చెప్పినవి. ఇది వేదాంతమునకు ద్రోహము చేసినట్లే: ఇస్స హతసాక్షిగా చనిపోయెను, కాని రక్షకునిగా చనిపోలేదు. అతని మరణముకంటె అతని జీవితము ఎంతో ముఖ్యమైనది. అతని మరణము ఒక అంతము, ప్రారంభము కాదు. సువార్తలు చెప్పిన యేసుయొక్క సేవ మరియు ఆయన అంతిమ నిర్దోషత్వము - పునరుర్థానమును, " పరిశుద్ధుడైన ఇస్స జీవితము " పూర్తిగా కాదంటుంది(ఒప్పుకోదు). ఇస్స శరీరము పిలాతుచేత రహస్యముగా మార్చబడినది. దీని తర్వాత అతని అనుచరులు అద్భుతమైన రీతిలో అతని శరీరము పరలోకానికి తీసికొనబడివెళ్ళినదని తప్పుగా అనుకొన్నారు. కాని నిజంగా అది పిలాతు ఎన్నుకొన్న సమాధిలో కుళ్ళిపోవుచుండెను.

పిలాతు ఆ శరీరమును ఇంకొక సమాధికి తరలించుట ద్వారా తిరుగుబాటు జరగదని ఎందుకు అనుకొన్నాడో, లేక మరి ఏ యితర కారణానికి కూడ ఈ గ్రంథములో నిదర్శనాలు లేవు. కాని పిలాతు ఒక పెద్ద క్రైస్తవ ఉద్యమము జరుగుతుందని భయపడినట్లైతే, మరియు యేసు శరీరము ఎక్కడ ఉంచబడినదో తెలిసియుంటె, పునరుర్థానముయొక్క ప్రచారమును చిత్తుచేయుటకు ఆయన శరీరమును తెచ్చి చూపించుటలో అర్థమున్నది. చరిత్రలో దీనిని గూర్చి ఏమియు లేదు.

కాని నోటొవిచ్‌యొక్క వివరణలకు అనుకూలముగా మరియు ప్రతికూలముగా ఉన్న నిదర్శనాలను చూడబోయె ముందు, నూతన ఆత్మీయతలోని చాల భాగముతో ఇస్సయొక్క వేదాంతమే విభిన్నముగా ఉందని మనము గుర్తించాలి. యేసు ఒక గూఢమైన(మర్మ మైన) గురువనుకొనే వారి యోచనను ఆదరించాలని చాలమంది తరచుగా ఇస్సను వేడుకొనుటను

ఆలోచిస్తే ఇది ప్రత్యేకముగా నిందాస్తుతిగా కనిపిస్తుంది.

ఈ గ్రంథము దేవుని గూర్చి ఒక వ్యక్తిగతమైన మరియు నైతికమైనవాడుగా మాట్లాడుచున్నది. వ్యక్తిగతముకాని శక్తిగా, ఒక సిద్ధాంతముగా, లేక నూతన ఆత్మీయతలో చాల భాగమువరకు అటు ఇటు కదిలే ఒక కంపనమువలె కాదు. మరి ముఖ్యముగా విగ్రహారాధనకు సంబంధించినంతవరకు వారి అవిధేయతనుబట్టి ఇస్సయొక్క దేవుడు మానవుల పట్ల చాల కోపముతో ఉన్నాడు. నూతన ఆత్మీయతకు చాలవరకు ఆత్మీయ బలమును కలిగించుచున్న హిందూత్వము దానిని చాల సార్లు వేదాంతముగా చేయుచున్నది.

మానవులు దైవాత్మలో కనీసము ఒక భాగమును తమలో కలిగియున్నారని ఇస్స చెప్పుచున్నప్పటికి, అతడు మానవులను పశ్చాత్తాప పడవలెనని పిలుచుచున్నాడు. పాపము ఒక వ్యక్తిగతమైన దేవుని దుఃఖపరిచే కార్యములు మరియు వ్యవహారముగా అర్థము చేసికొనబడుచున్నది. పాపరాహిత్యము మరియు అనంత శక్తిని వక్కాణించే నూతన ఆత్మీయతయొక్క మానవ శక్తి దృష్ట్యా చూస్తే ఇది విభిన్నముగానున్నది. ఒకానొక సమయములో ఇస్స మానవుడు అద్భుతములు చేయలేడని చెప్పుచున్నాడు(11:7). ఇది నవీన యుగపు ఆలోచనయొక్క ఆధ్యాత్మిక ప్రవృత్తికి అతనిని దూరముగా పెట్టుచున్నది.

అదియునుగాక, " జోశ్యగాండ్లను ఆశ్రయించేవాడు వాడి గుండె గుడిని అపవిత్రపరచుకొని, సృష్టికర్తలో అతనికి విశ్వాసము లేదని చెప్పుచూ" దైవత్వాన్ని వ్యతిరేకిస్తున్నాడు(11:10). చిలుక కార్డును చదువుట, ఒక చింగ్‌ను పడవేయుట, స్ఫటికము ద్వారా దైవత్వాన్ని వాడుట, వివిధ ఆత్మీయ విచారణ చేసే అనేకమందిచేత అంగీకరించబడిన ఆత్మవిచారణలు మొదలైనటువంటి అనేక దైవత్వానికి సంబంధించిన ఆచారములెన్నైననూ,

వాటిని ఇది అడ్డగించుచున్నది.

తిరిగి అవతారమెత్తుట మీద ఇస్సయొక్క కథ అస్పష్టతను కనుపరచుచున్నది అది దేవుడు ఏదో ఒక విధంగా ఇస్సలో " తిరిగి అవతరించినట్లు " చెప్పుచున్నది కాని తీర్పు దినమును గూర్చి చివరి తీర్పు అయినట్లుగా కూడా చెప్పుచున్నది. దేవుడు " ఎప్పుడునూ ఆయన బిడ్డ ఆత్మను దండించుట కొరకు ఒక మృగములో పడవేయుట ద్వారా అవమానపరచడని చెప్పుచూ ఇస్స, మరొక జన్మనెత్తుటమును కాదన్నాడు"(6:11). కాబట్టి ఈ గ్రంథము కనీసము పునర్జన్మ సిద్ధాంతము సంబంధించినంతవరకు స్పష్టముగానున్నదని మనము చెప్పవచ్చును.

" మానవ కుమారులలో అగ్రగణ్యుడు : పరిశుద్ధుడైన ఇస్సయొక్క జీవితము" వాస్తవానికి ఒక వేదాంతపరమైన కదంబము. జానెట్ బాక్ వ్రాసిన యేసుయొక్క మర్మము అనే గ్రంథము వంటివి యేసు ప్రయాణము చేసెననుకొనే ప్రయాణములను ఆయనను సంఘము నమ్మాలనుకొనే విషయముకంటె తూర్పుకు చెందిన ఒక మర్మమైన వాడుగా బయలు పరచుచున్నవని చెప్పుచున్నప్పటికినీ, ఇది నూతన యుగపు ముఖ్య సిద్ధాంతాలను స్పష్టముగా ఆదరించదు.

జానెట్ బాక్ మరియు ఇతర రచయితలు, ఎడ్గర్ కేసె మరియు లెవి డౌనింగ్ పరవశించిన స్థితిలో వారు పొందిన అనేక ఆత్మీయ ప్రకటనలతో నోటొవిచ్ గ్రంథమును ఒక ఉపభాగముగా చేయు ఉద్దేశమును కలిగియున్నారు. యేసును గూర్చిన విశేషమైన సత్యము పరిశుద్ధుడైన ఇస్స అనుటకు మనకు ఏ చారిత్రాత్మక నిదర్శనము ఉన్నది? దీనిని గూర్చి మనము తరువాతి భాగములో చర్చించెదము.

---

(1) ఎడ్గర్ జె. గుడ్‌స్పీడ్, మోడర్న్ అపొక్రిఫ (బోస్టన్: ద బీకన్ ప్రెస్, 1956),7
(2) యేసు మరియు ప్రస్తుత కాలపు భారతీయ గురువులయొక్క పోలికల వివరణ కొరకు విశాల్ మంగల్‌వాడి గారి ద వాల్డ్ ఆఫ్ గురుస్ అనే పుస్తకాన్ని చూడండి.
(3) " పరిశుద్ధుడైన ఇస్స జీవితము "తో సంబంధమున్నదనుకొనే ఎలిజబెత్ కాస్పరి కథ ఈ వచనమును ఎలిజబెత్ క్లార ప్రొఫెట్‌యొక్క యేసు చరిత్రలో తప్పిపోయిన సంవత్సరములు లో సంరక్షణగా వాడుతుంది. (లివింగ్‌స్టన్, సమిట్ యూనివర్సిటీ ప్రెస్, 1984), 317. జానెట్ బాక్‌యొక్క యేసు మర్మము (లాస్ ఏంజలస్: ఔర బుక్స్, 1984), 116-17.
(4) జానెట్ బాక్‌యొక్క యేసు మర్మము(లాస్ ఏంజలస్: ఔర బుక్స్, 1984), 116-17.
(5) ఫ్రెంచ్ మరియు అమెరికా వారి ముద్రణలు, పెర్ బెఫ్కా, యేసును గూర్చిన వింతైన కథలు(ఫిలడెల్ఫియా: ఫోర్ట్రెస్ ప్రెస్, 1985), 121 మీద ఖచ్చితమైన పుస్తక వివరణ కొరకు గుడ్‌స్పీడ్, 3, చూడండి.
(6) జె.హెచ్. కొనెల్లి మరియు ఎల్. లాండ్స్‌బర్గ్ చేత తర్జుమా చేయబడిన నికొలాస్ నొటొవిచ్‌యొక్క యేసు క్రీస్తుయొక్క అవిదితమైన జీవితము (న్యూయార్క్:ఆర్.ఎఫ్. ఫెన్నొ మరియు కంపెని, 1890),7. ( మొదటి ప్రచురణలు 1894 వరకు రాలేదు కాబట్టి ఈ చెప్పబడిన ముద్రణ తారీఖు ఖచ్చితమైనది కాకపోవచ్చు.) వీర్‌చంద్ ఆర్. గాంధీ చేత తర్జుమా చేయబడి మరియు జి.ఎల్. క్రిష్టి చేత పునర్విమర్శ చేయబడి అచ్చు వేయించిన గ్రంథము కంటె ఈ గ్రంథము తర్జుమాలో తక్కువ సంగ్రహించబడినది కాబట్టి దీనిని ఉదహరించుటకు నేను ఎన్నుకొనియున్నాను.(షికాగొ: ప్రొగ్రెస్సివ్ థింకర్ పబ్లిషింగ్ హౌస్, 1907).
(7) నొటొవిచ్, 8.
(8) దీనిని గూర్చిన ఆయన ఊహ ఎప్పుడునూ చెప్పబడలేదు.
(9) నొటొవిచ్, 10.

(10) నొటొవిచ్, 10.

(11) నొటొవిచ్. 10. 229-30.

(12) క్లుప్తంగా ఉన్న ఈ కథ నిర్గమ కాండములోని వివరణనుండి చాల విధాలుగా వేరుగానున్నది కాని మనము దీనిని గురించి చింతించనవసరములేదు.

(13) బౌద్ధమతస్థులు దేనినైననూ ఆరాధించినట్లైతే అది బుద్ధుని మాత్రమే, బ్రహ్మను కాదు.